TG/TEL/25/A3731

# నిజం
దృష్టి తెలుగు న్యూస్

WANTED
రిపోర్టర్లు కావలెను
నిజం దృష్టి తెలుగు న్యూస్
దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
సెల్: 9247842354

హైదరాబాద్ | ఎడిటర్: వరుదు సుజాత | సంపుటి:-1 | సంచిక:-86 | పేజీలు:-4 | బుధవారం 04-03-2026 | వెల: 2-00

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM

## దేశ ఆవిష్కరణ రంగంలో తెలంగాణ ముందంజ




- విజ్ఞానం ప్రయోగశాలల గోడలకే పరిమితం కాకుండా ఆవిష్కరణలు ప్రాయోజిక ఫలితాలుగా మారాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.
- భారత్ ప్రస్తుతం కీలకమైన డీప్-టెక్ క్షణంలో నిలిచిందని, కృత్రిమ మేధస్సు, సెమీకండక్టర్ వ్యవస్థలు, వాతావరణ సాంకేతికతలు, ఆధునిక తయారీ, భౌగోళిక మేధస్సు వంటి రంగాల్లో జరుగుతున్న పురోగతులు దేశ పోటీతత్వాన్ని నిర్ణయిస్తాయని అభిప్రాయ పడ్డారు. మిగతా 2లో

## స్వప్రయోజనాల కోసం ఫ్యూచర్ సిటీ గురించి
# మాత్రమే మాట్లాడుతున్నారు

**అన్ని రంగాల్లో తెలంగాణ తిరోగమనం**
**రేవంత్ రెడ్డి అవగాహనా రాహిత్యం**
**నాయకులకు కేటీఆర్ దిశానిర్దేశం**

రెండు సంవత్సరాల కాలంలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరాన్ని అన్ని రంగాల్లో అధఃపాతాళానికి కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి తీసుకుపోయారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.

ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కేవలం తన ఆర్థిక ప్రయోజనాలు, రియల్ ఎస్టేట్ వ్యవహారాల కోసం మాత్రమే రేవంత్ రెడ్డి పరిపాలన చేస్తున్నాడని, అందుకే హైదరాబాద్ నగరంలో భూములే లక్ష్యంగా అక్రమ సంపాదన కోసమే పూర్తి స్థాయిలో హైదరాబాద్ నగరాన్ని పతనానికి పడగొట్టారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు

రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు, అనుచరుల కోసం వేల కోట్ల రూపాయలను రాష్ట్ర రాజధాని నుంచి దోచుకోవడానికి 'హైడ్రా' నుంచి మొదలుకొని పారిశ్రామిక భూముల స్కామ్, మరియు టీడీఆర్ పేరిట మరొక స్కామ్, ఇలా ఫోర్త్ సిటీ భూముల కుంభకోణం, రేవంత్ రెడ్డి 24 నెలలుగా చేసింది కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారమే అని కేటీఆర్ అన్నారు.

రాష్ట్ర రాజధానిలో కనీసం దోమల నివారణ కూడా చేయలేనంత దుర్మార్గమైన పరిపాలనా వైఫల్యం నెలకొని ఉన్నదని, నగరంలో 10 సంవత్సరాల క్రితం ఎప్పుడూ లేనటువంటి కరెంట్ కోతలు, మంచినీటి ఇబ్బందులు, పారిశుద్ధ్య సమస్యలు అన్ని తిరిగి రాష్ట్ర రాజధానిలో దర్శనమిస్తున్నాయని, నగర ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారని కేటీఆర్ అన్నారు.



హైదరాబాద్ నగరంలో మౌలిక వసతుల కల్పన చేయకుండా, కనీస పౌర సేవలు అందించకుండా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ నగరాన్ని అన్ని రంగాల్లో తిరోగమనంలోకి తీసుకువెళ్తుందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

రెండు సంవత్సరాల కాలంలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరాన్ని అన్ని రంగాల్లో అధఃపాతాళానికి కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి తీసుకుపోయారని బీఆర్ఎస్ మిగతా 2లో

## ఆ 5 గ్రామాలను తెలంగాణకు ఇచ్చేయండి



- ఈ ప్రతిపాదనకు చంద్రబాబు మానవత్వంతో అంగీకరించాలి
- భద్రాద్రి ఆలయానికి కనీస సౌకర్యాలు లేవని వ్యాఖ్య
- సామరస్యంగా సమస్యను ముగించాలని సూచన

భద్రాచలం సమీపంలో ఆంధ్రప్రదేశ్‌లో విలీనమైన ఐదు గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణకు అప్పగించాలనే మిగతా 2లో

## ఇరాన్ తాత్కాలిక సుప్రీం లీడర్ ఎయిర్ స్ట్రైక్స్ లో హతమయ్యాడా?

రెండు రోజుల క్రితం ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతి

తాత్కాలిక సుప్రీం లీడర్‌గా బాధ్యతలు చేపట్టిన అలీ రెజా అరాఫీ

అరాఫీ కూడా మృతి చెందినట్లు కథనాలు

ధృవీకరించని ఇరాన్ అధికార వర్గాలు



అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త వైమానిక దాడిలో ఇరాన్ తాత్కాలిక సుప్రీం లీడర్ అలీ రెజా అరాఫీ కూడా మరణించినట్లుగా మీడియాలో కథనాలు వస్తున్నాయి. మిగతా 2లో

## చారిత్రాత్మక విజయం.. ఇరానియన్లకు ఇది గొప్ప అవకాశం

ఇరాన్ మీడియా కంటే ముందే ఆ దేశ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ తమ దాడుల్లో మరణించినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే.



ఇరాన్ మీడియా కంటే ముందే ఆ దేశ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ తమ దాడుల్లో మరణించినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. మిగతా 2లో

## ఇజ్రాయిల్ ప్రధాని టార్గెట్‌గా ఇరాన్ మిస్సైల్ దాడులు

అమెరికా-ఇజ్రాయిల్ లు సంయుక్తంగా ఇరాన్ సుప్రీం లీడర్ ఆయుతుల్లా ఖమేనీ మృతిచెందిన తర్వాత యుద్ధ తీవ్రత మరింత ముదిరింది.



అమెరికా-ఇజ్రాయిల్ లు సంయుక్తంగా ఇరాన్ సుప్రీం లీడర్ ఆయుతుల్లా ఖమేనీ మృతిచెందిన తర్వాత యుద్ధ తీవ్రత మరింత ముదిరింది. తన శత్రు దేశాలుగా భావిస్తున్న వాటిపై ఇరాన్ మిగతా 2లో

## యాదవ జాతి మొత్తం ఐక్యంగా ఉండాలి



- యాదవ జాతి మొత్తం ఐక్యంగా ఉండాలని.. అప్పుడే రాజకీయంగా అభివృద్ధి సాధించగలమని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు.
- నాంపల్లిలోని తెలుగు అకాడమీలో నిర్వహించిన దక్షిణ భారత యాదవ ప్లీనరీకి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
- రాష్ట్రంలో కానీ, దేశంలో కానీ యాదవ జాతి పెద్ద సంఖ్యలో ఉన్నదన్నారు.

యాదవ జాతి మొత్తం ఐక్యంగా ఉండాలని.. అప్పుడే రాజకీయంగా అభివృద్ధి సాధించగలమని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు.నాంపల్లిలోని తెలుగు అకాడమీలో మిగతా 2లో

## వ్యక్తిగతంగా పరిశీలిస్తా.. క్రమం తప్పకుండా
# సమీక్షలు నిర్వహిస్తా

**ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడొద్దు..**
**డిజిటల్ గవర్నెన్స్‌ను అమలు చేయాలి..**
**డేటా కార్యదర్శుల వద్ద సిద్ధంగా ఉండాలి..**
**కార్యాచరణ రూపొందించుకోవాలి..**

ఇకపై అద్దె భవనాలలో ప్రభుత్వ కార్యాలయాలు ఉండకూడదు

ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి పనులు, ప్రజోపయోగ కార్యక్రమాలను రాష్ట్ర ప్రజలకు మరింత చేరువ చేయాలనే సంకల్పంతో రాష్ట్రంలో 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం చేపడుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.

మార్చి 6వ తేదీ నుంచి జూన్ 12 వరకు 99 రోజులపాటు రాష్ట్రంలో ఈ ప్రణాళికను అమలు చేయాలని అన్ని శాఖల కార్యదర్శులు, ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఈ వేడుకను పురస్కరించుకొని 99 రోజుల పాటు జరిగే 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వర్తించాలని అధికారులను ఆదేశించారు.

జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ 4 కోట్ల ప్రజల పండుగ సంబురంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ వేడుకను పురస్కరించుకొని 99 రోజుల పాటు జరిగే 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వర్తించాలని అధికారులను ఆదేశించారు.

ముఖ్యమంత్రి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో అన్ని శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

మార్చి 6వ తేదీ నుంచి జూన్ 12 వరకు 99 రోజులపాటు రాష్ట్రంలో ఈ ప్రణాళికను అమలు చేయాలని అన్ని శాఖల కార్యదర్శులు, ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ 4 కోట్ల ప్రజల పండుగ సంబురంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.



ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి పనులు, ప్రజోపయోగ కార్యక్రమాలను రాష్ట్ర ప్రజలకు మరింత చేరువ చేయాలనే సంకల్పంతో రాష్ట్రంలో 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం చేపడుతున్నట్లు మిగతా 2లో

## భారత్‌లో చారిత్రాత్మక మార్పు.. 2070 నాటికి నెట్ జీరో టార్గెట్



- ప్రజలకు ఆహారం అందించడం కష్టం!
- ప్రధాని మోడీ నాయకత్వంలో భారత్‌లో చారిత్రాత్మక మార్పు వచ్చిందని, పారదర్శకమైన సాంకేతిక ఆధారిత పరిపాలన అందిస్తూ కొత్త ప్రమాణాలతో ముందుకు సాగుతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.
- భారత్ 2070 నాటికి నెట్ జీరో లక్ష్యాన్ని సాధించాలనే సంకల్పంతో కేంద్రం ఉందని, ఈ ప్రయాణంలో డీప్ టెక్నాలజీ ఎంతో కీలకంగా మారుతుందన్నారు.

ప్రధాని మోడీ నాయకత్వంలో భారత్‌లో చారిత్రాత్మక మార్పు వచ్చిందని, పారదర్శకమైన సాంకేతిక ఆధారిత పరిపాలన అందిస్తూ కొత్త ప్రమాణాలతో ముందుకు సాగుతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.భారత్ 2070 నాటికి నెట్ జీరో లక్ష్యాన్ని మిగతా 2లో

## మావోయిస్టుల దారిలోనే
# నడుస్తూ దేశంపై దాడి చేస్తోంది

**అది ముస్లిం లీగ్-మావోయిస్టు కాంగ్రెస్**

కాంగ్రెస్‌పై ప్రధాని నరేంద్ర మోదీ ఆగ్రహం

విపక్ష కాంగ్రెస్‌పై ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి నిప్పులు చెరిగారు.

ఏఐ ఇంపాక్ట్ సదస్సులో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు చొక్కాలు విప్పేసి నిరసన తెలపడం పట్ల ఆగ్రహం వ్యక్తంచేశారు.




విపక్ష కాంగ్రెస్‌పై ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి నిప్పులు చెరిగారు. ఏఐ ఇంపాక్ట్ సదస్సులో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు చొక్కాలు విప్పేసి నిరసన తెలపడం పట్ల ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రపంచ దేశాల ఎదుట మిగతా 2లో

## కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలి



కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో స్థానిక యువతకే 80 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు.

కొలువుల కోసం కొట్లాట పేరిట హన్మకొండ జిల్లా కాజీపేట చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన మహా ధర్నాలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు

కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో స్థానిక యువతకే 80 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు.కొలువుల కోసం మిగతా 2లో

## నేతలు తమ మధ్య నెలకొన్న
# విభేదాలు పక్కన పెట్టండి.

**పార్టీ కంటే ఎవరు పెద్ద కాదు**

పార్టీలో బీజేపీ కోవర్టులు

కాంగ్రెస్ పార్టీలో గ్రూప్ తగాదాలపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సీరియస్ అయ్యారు.

ఇక పద్ధతి మార్చుకోవాలని, లేకుంటే మల్లికార్జున ఖర్గే నేను కలిసి మిమ్మల్ని సెట్ రైట్ చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు.



కాంగ్రెస్ పార్టీలో గ్రూప్ తగాదాలపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సీరియస్ అయ్యారు. ఇక పద్ధతి మార్చుకోవాలని, లేకుంటే మల్లికార్జున ఖర్గే నేను కలిసి మిగతా 2లో

## అల్లపూర్ డివిజన్ పర్వత నగర్ లో పర్యటించిన ఎమ్మెల్యే: మాధవరం కృష్ణారావు



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, మార్చి 3:** కూకట్పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , మాజీ కార్పొరేటర్ సబిహా గోసుద్దీన్ తో కలిసి పర్వత నగర్ ప్రజల పిలుపు మేరకు పర్వత నగర్ వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్వత్ నగర్ 1007 సర్వే నంబర్ లో ఎంతో కాలం కిందట ప్రభుత్వ అనుమతులతో ఇళ్లు నిర్మించుకున్న వారిని కొందరు వ్యక్తులు కోర్టు ఉత్తర్వుల పేరుతో నోటీసులు ఇస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ప్రజలు ఎవరు భయపడొద్దని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు భరోసా ఇచ్చారు...పేద ప్రజల ఇళ్లను లాక్కోవడం, పేదల ఇళ్లను ఏదో ఒక కారణం చెప్పి కూల్చివేయడం ఈ ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని విమర్శించారు. పర్వత్ నగర్ లో స్థలాలను గుంజుకునేందుకు కొందరు చేస్తున్న కుట్రలకు ఎవరు భయాందోళనకు గురికావద్దని సూచించారు. పర్వత్ నగర్ వాసుల సమాచారంతో మంగళవారం ఉదయం స్థానిక మాజీ కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్ తో కలిసి స్థానికంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు వారి ఆందోళనను వ్యక్త పరిచారు. ఇంటి నెంబర్లు, ప్రాపర్టీ ట్యాక్స్ లు, విద్యుత్, మంచినీటి కనెక్షన్లు, ప్రభుత్వ అనుమతి పత్రాలు వంటివి అన్ని ఉన్నా కూడా కోర్టు ఆర్డర్ పేరుతో భయాందోళనకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎవరూ కూడా ఆందోళనకు గురికావద్దని ఏమ్మెల్యే భరోసా ఇచ్చారు..

## పాన్ కార్డు నిబంధనల్లో భారీ మార్పులు




**మార్చి 3 (నిజం న్యూస్):** ఏప్రిల్ 1వ తేదీ నుండి అమల్లోకి రానున్న ఆదాయపు పన్ను చట్టం-2025 సామాన్యులకు ఊరటనిస్తోంది. బ్యాంకింగ్ లావాదేవీల్లో రోజువారీ రూ.50 వేల పరిమితిని తొలగించి, వార్షికంగా రూ.10 లక్షలకు మార్చారు. ఆస్తి కొనుగోలుపై పాన్ పరిమితిని రూ.20 లక్షలకు, హోటల్ బిల్లులపై రూ.లక్షకు పెంచారు. రూ.5 లక్షల లోపు వాహనాలకు పాన్ అవసరం లేదు. పన్ను నిబంధనలను సరళతరం చేస్తూ సెక్షన్లను 536కి తగ్గించారు.

## తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గారి అరెస్ట్

**మార్చి 3 (నిజం న్యూస్):** నార్సింగిలో మూసీ నదిని ఆక్రమించి అక్రమంగా నిర్మిస్తున్న భవనాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానికులతో కలిసి ఈ రోజు సాయంత్రం 4 గంటల నుంచి కవిత ధర్నాహైడ్రా బుల్డోజర్లు అక్కడికి వచ్చే వరకు ఆందోళన విరమించేది లేదని బైఠాయించిన కవితఅరెస్ట్ చేసిన పోలీసులు.. కవితతో పాటు పలువురు జాగృతి నాయకుల అరెస్ట్

## సూర్యాపేట: 30 మంది సైబర్ నేరగాళ్ల అరెస్ట్



**మార్చి 3 (నిజం న్యూస్):** ఆన్లైన్ గేమింగ్ పేరుతో లక్షల రూపాయల మోసం చేస్తున్న 30 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు.కోదాడ నియోజకవర్గ పరిధిలోని చిలుకూరు, తెల్లబల్లి, పాలారం, లక్ష్మీపురం, వల్లాపురం, ఆకుపాముల గ్రామాలకు చెందిన వారిని అదుపులోకి తీసుకుని, బ్యాంక్ ఖాతాలు సీజ్ చేశారు. నిందితులపై నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేసి రిమాండు తరలించారు.

## కుత్బుల్లాపూర్ తహసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

### లంచం తీసుకుంటూ పట్టుబడ్డ జూనియర్ అసిస్టెంట్ గణేష్



**నిజం న్యూస్ కుత్బుల్లాపూర్ ప్రతినిధి, మార్చి 3:** కుత్బుల్లాపూర్ తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ఏసీబీ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ జారీ చేసేందుకు లంచం డిమాండ్ చేసిన జూనియర్ అసిస్టెంట్ (ఇంచార్జ్ గ్రామ పాలన అధికారి) జి. గణేష్, ఏసీ బీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా చిక్కారు. బాధితుడి నుంచి ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ప్రాసెస్ చేయడానికి గణేష్ రూ. 20,000 లంచం డిమాండ్ చేశారు. అందులో భాగంగా గతంలోనే రూ.5,000 అడ్వాన్స్ గా తీసుకున్నాడు. మిగిలిన రూ.15,000 నగదు ను సోమవారం బాధితుల నుండి తీసుకుంటుండగా సిటీ రేంజ్-1 ఏసీబీ అధికారులు ఆయనను పట్టుకున్నారు. నిందితుడు నుంచి రూ.15,000 లంచం నగదును స్వాధీనం చేసుకున్న అధికారులు. ఆయనను అరెస్టు చేసి నాంపల్లిలోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరు పరిచారు. అవినీతికి వ్యతిరేకంగా ప్రజలు ధైర్యంగా ముందుకు రావాలని ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు లేదా వాట్సప్ నెంబర్ 944044 61 06 కు ఫిర్యాదు చెయ్యాలని ఏసీబీ అధికారులు కోరారు.

## ఇరాన్ దాడులు.. ముగ్గురు భారతీయులు మృతి

**మార్చి 3 (నిజం న్యూస్):** పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధపరిస్థితుల్లో ఇప్పటి వరకు ముగ్గురు భారతీయులు మృతి చెందారు. అమెరికా-ఇజ్రాయెల్పై ఇరాన్ చేపట్టిన ప్రతీకార దాడుల్లో ముగ్గురు భారత నావికులు చనిపోయినట్లు షిప్పింగ్ డైరెక్టర్ జనరల్ వెల్లడించారు. ఒమన్ తీరంలోని రెండు నౌకలపై దాడి జరిగింది. ఈ విషయాన్ని ఒమన్లోని భారత రాయబార కార్యాలయం ధ్రువీకరించింది.

# ఇరాన్‌తో యుద్ధం: అమెరికాకు చుక్కలు చూపిస్తున్న ఖర్చులు




ఒక్కరోజే రూ. 7 వేల కోట్లు! వాషింగ్టన్/టెహ్రాన్: పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ జ్వాలలు అమెరికా ఆర్థిక వ్యవస్థపై పెను భారాన్ని మోపుతున్నాయి. ఇరాన్‌పై ప్రారంభించిన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' అగ్రరాజ్యానికి భారీ ఖర్చుతో కూడుకున్న వ్యవహారంగా మారింది. తాజా అంచనాల ప్రకారం, యుద్ధం మొదలైన తొలి 24 గంటల్లోనే అమెరికా సుమారు 779 మిలియన్ డాలర్లు (దాదాపు ?7,000 కోట్లు) ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. నిర్వహణ భారంతో అల్లాడుతున్న ఖజానా కేవలం దాడులకే కాకుండా, యుద్ధ నౌకల నిర్వహణకు అమెరికా భారీగా చెల్లించాల్సి వస్తోంది. యూఎస్ఎస్ గెరాల్డ్ ఆర్ ఫోర్డ్ వంటి ఒక్కో యుద్ధ విమాన వాహక నౌక నిర్వహణకే రోజుకు 6.5 మిలియన్ డాలర్లు (సుమారు ?59 కోట్లు) ఖర్చవుతోంది. యుద్ధానికి ముందే బలగాల మోహరింపు కోసం మరో ?5,700 కోట్లకు పైగా వెచ్చించినట్లు రక్షణ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఆయుధాల నష్టం.. ఆందోళనలో రక్షణ శాఖ ఆర్థిక భారంతో పాటు సాంకేతిక నష్టం కూడా అమెరికాను కలవరపెడుతోంది. కువైట్‌లో అమెరికాకు చెందిన మూడు యుద్ధ విమానాలు కూలిపోవడం పెద్ద దెబ్బగా భావిస్తున్నారు. ఉక్రెయిన్, ఇండో-పసిఫిక్ ప్రాంతాల్లో ఇప్పటికే క్షిపణి నిరోధక వ్యవస్థలను మోహరించిన నేపథ్యంలో, ఇరాన్ యుద్ధంలో ఆయుధాలను కోల్పోవడం అమెరికా రక్షణ సామర్థ్యాన్ని ప్రశ్నార్థకం చేస్తోంది. మొత్తం లెక్క 3 లక్షల కోట్లు దాటింది! 2023 అక్టోబరులో హమాస్ దాడి తర్వాత నుంచి ఇప్పటివరకు పశ్చిమాసియాలో అమెరికా చేసిన మొత్తం ఖర్చు సుమారు 33.77 బిలియన్ డాలర్లకు (దాదాపు ?3.1 లక్షల కోట్లు) చేరినట్లు బ్రౌన్ యూనివర్సిటీ అధ్యయనం వెల్లడించింది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ యుద్ధం మరో 4-5 వారాలు కొనసాగవచ్చని ప్రకటించిన నేపథ్యంలో, ఈ ఆర్థిక భారం అమాంతం పెరిగే అవకాశం ఉంది. మరోవైపు, ఇరాన్ హార్ముజ్ జలసంధిని మూసివేస్తామని హెచ్చరించడం ప్రపంచ వాణిజ్యంపై, ముఖ్యంగా చమురు ధరలపై తీవ్ర ప్రభావం చూపేలా కనిపిస్తోంది.

# ఆసుపత్రిలో చోరీ కేసును ఛేదించిన మియాపూర్ పోలీసులు

### 7 తులాల బంగారం రికవరీ

**నిజం న్యూస్ శేర్లింగంపల్లి ప్రతినిధి, మార్చి 3:** మదీనగూడలోని ఓ ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రిలో రోగుల సహాయకుల అజాగ్రత్తను ఆసరాగా చేసుకుని వరుస చోరీలకు పాల్పడుతున్న మహిళను మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. మియాపూర్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రమేష్ నాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. చందానగర్ శివాజీ నగర్‌కు చెందిన జె. దుర్గ (45) అనే మహిళ అదే ఆసుపత్రిలో హౌజ్ కీపింగ్ సిబ్బందిగా పనిచేస్తూ, సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో ఈ నేరాలకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలింది.గత నెల ఫిబ్రవరి 25న, చందానగర్ అపర్ణ హిల్ పార్క్‌కు చెందిన ఒక సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ తన భార్య చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేరారు. ఆమె ఎస్ఐసీయూలో ఉండగా, ఆయన గదిలో ఒంటరిగా ఉన్న సమయంలో నిందితురాలు కేవలం ఐదు నిమిషాల వ్యవధిలో (రాత్రి 8:51 నుండి 8:56 మధ్య) లోపలికి ప్రవేశించి, బ్యాగులో భద్రపరిచిన 3 తులాల గొలుసు, 3 తులాల గాజులు, ఒక తులం చెవి రింగులతో పాటు 3 తులాల వెండి వస్తువులను అపహరించింది. మరుసటి రోజు ఉదయం



బాధితుడు తన వస్తువులు పోయినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసుకున్న మియాపూర్ పోలీసులు, డీఐ రమేష్ నాయుడు నేతృత్వంలో ఆసుపత్రిలోని సీసీటీవీ కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నిందితురాలు అనుమానాస్పదంగా గదిలోకి వెళ్లడం, విధి ముగిసిన తర్వాత భద్రతా సిబ్బందికి తన సంచిని చూపించకుండా తనిఖీల నుండి తప్పించుకోవడం కెమెరాలో రికార్డ్ అయ్యింది. సాంకేతిక ఆధారాల సహాయంతో పోలీసులు ఆమె నివాసంలోనే అదుపులోకి తీసుకున్నారు. విచారణలో ఆమె తన నేరాన్ని అంగీకరించింది. స్వాధీనం చేసుకున్న సొత్తు: నిందితురాలి వద్ద నుండి సుమారు 7 తులాల బంగారు ఆభరణాలు మరియు 2.5 తులాల వెండి వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసును అత్యంత వేగంగా ఛేదించి, బాధితులకు న్యాయం చేసిన పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలు, ఆసుపత్రి యాజమాన్యాలకు సూచనలు: ఆసుపత్రులకు వచ్చేటప్పుడు విలువైన ఆభరణాలు, భారీ నగదు వెంట తీసుకురావద్దు. ఆసుపత్రి యాజమాన్యాలు తమ సిబ్బందిపై నిఘా ఉంచాలన్నారు. సీసీటీవీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూసుకోవాలని సూచించారు. ఏదైనా అనుమానాస్పద వ్యక్తి లేదా సంఘటన కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### టిపిసిసిప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త

**నిజం న్యూస్ హైదరాబాద్ (నాగోల్), మార్చి 3:** దేశ జనాభాలో సగభాగం ఉన్న మహిళలు అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అన్ని రంగాల్లో ముందుకు సాగాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త, పిలుపునిచ్చారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ (ఐవీఎఫ్) ఆధ్వర్యంలో నాగోలులోని శుభం కన్వెన్షన్ హాలు లో సోమవారం ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథులుగా ఉప్పల శ్రీనివాస్ గుప్త, ఎల్బీనగర్ ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి,ఎమ్మెల్సీ సురభి వానిదేవి లతోపాటు ఐవీఎఫ్ జాతీయ, రాష్ట్ర నాయకులు, వివిధ సామాజిక సంస్థల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో మహిళలు హాజరయ్యారు.ఉప్పల శ్రీనివాస్ గుప్త, మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్య వైశ్యులకు మున్సిపల్ ఎన్నికల్లో మేయర్ గా డిప్యూటీ మేయర్ గా చైర్మెన్ లుగా కౌన్సిలర్ గా అవకాశం కల్పించాడు అని ఆయన అన్నారు.ఎన్నో యేండ్ల ఆకాంక్ష ఆర్య వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికే దక్కుతుంది అని ఆయన అన్నారు.మహిళా శక్తి దేశాభివృద్ధికి మూలస్తంభంఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, ఒకప్పుడు వంటింటికే పరిమితమవుతున్న మహిళలు నేడు విద్య, ఉద్యోగాలు, వ్యాపార రంగాలు, రాజకీయాలు, సాంకేతిక రంగాలలో విశేష ప్రతిభ కనబరుస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వాలు కల్పిస్తున్న పథకాలు, రుణ సదుపాయాలు, స్వయం ఉపాధి అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఉన్న అవకాశాలకే పరిమితం కాకుండా, మరిన్ని అవకాశాలను స్వయంగా వెతుక్కుంటూ ఆర్థిక స్వావలంబన సాధించాలని మహిళలకు పిలుపునిచ్చారు.ఎమ్మెల్సీ వాణి దేవి మాట్లాడుతూ.. మహిళ బాగుంటేనే కుటుంబం బాగుంటుందని, కుటుంబం బాగుంటేనే సమాజం, రాష్ట్రం, దేశం అభివృద్ధి సాధిస్తాయని వారు స్పష్టం చేశారు.మహిళలపై వేధింపుల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు అవసరంసమాజంలో ఇంకా అనేక మహిళలు వేధింపులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టాలు ఉన్నప్పటికీ వాటి అమలులో లోపాల వల్ల సమస్యలు కొనసాగుతున్నాయని, మహిళల గౌరవం కాపాడేలా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... మహిళల భద్రత, సమాన హక్కులు, ఆర్థిక స్వేచ్ఛ సాధనలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని సూచించారు.ఐవీఎఫ్ సేవా కార్యక్రమాలకు ప్రశంసలుఅంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ సేవాభావంతో పేద, మధ్యతరగతి, బలహీన వర్గాల మహిళలకు అండగా నిలుస్తోందని వక్తలు అభినందించారు. సెంట్రల్ అడ్వైజర్ కమిటీ చైర్మన్ గంజి రాజమౌళి గుప్త, మాట్లాడుతూ మహిళల్లో ఆర్థిక స్వావలంబన పెంపొందించే ఉద్దేశంతో చేతివృత్తి పనుల ప్రోత్సాహం, కుట్టు యంత్రాల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని తెలిపారు.అలాగే వక్తలు మాట్లాడడం జరిగింది.ఇలాంటి సేవ కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని కోరడం జరిగింది.5 గురికి కుట్టి మిషన్ లు అందజేయడం జరిగింది.మహిళల సందేశాలతో సభ ఉత్సాహభరితంకార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు పాల్గొని తమ అనుభవాలు, విజయగాథలు, సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలను పంచుకున్నారు. మహిళల ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు ప్రతిఫలించిన ఈ వేడుక ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.చివరిగా, మహిళా సాధికారతే సమాజ పురోగతికి మార్గమని, ప్రతి మహిళ తన సామర్థ్యాన్ని గుర్తించి ముందుకు సాగాలని వక్తలు ఆకాంక్షించారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎక్స్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా,ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత, సినీనటుడు మాజీమంత్రి బాబు మోహన్, సినీ నటులు కవిత, నాగోల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ మక్బుల్ జానీ, కరాటే కళ్యాణి, బిజెపి నాయకులు చికోటి ప్రవీణ్ ఐ వి ఎఫ్ ప్రథమ మహిళ ఉప్పల స్వప్న, మహిళ అధ్యక్షురాలు చందా భాగ్య లక్ష్మి , మంజుల, ఐ వి ఎఫ్ నాయకులు కక్కిరాల రమేశ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్ గుప్త,యూత్ అధ్యక్షుడు కట్ట రవి గుప్త, కోశాధికారి నరేష్ గుప్త ముత్యాల సత్తయ్య , మూర్తి కాచం కృష్ణమూర్తి ఐ వి ఎఫ్ నాయకులు, మహిళ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.




## నల్ల చెరువు పై చిరునవ్వుల విరబూత




**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, మార్చి 3:** కూకట్పల్లి గ్రామంలో ప్రసిద్ధి చెందిన నీటి సౌధం.... ఒకప్పుడు గ్రామానికి తాగునీరు అందించి వ్యవసాయానికి...పాడిపంటలకు జీవాధారమైన నల్ల చెరువు గడిచిన దశాబ్ద కాలంలో పూర్తిగా మురికి నీరు డ్రైనేజ్ నీరు బురద ఇంకా చెత్తతో నిండిపోయింది. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత హైదరాబాద్ నగరంలో పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించేందుకు అలాగే మరుగున పడిన నీటి వనరులను శుద్ధి చేసి పర్యావరణాన్ని కాపాడేందుకు తీసుకున్న చర్యల్లో భాగంగా కూకట్పల్లి నల్ల చెరువును న్ణ=ూూ ఆధ్వర్యంలో పూర్తిగా శుద్ధి చేసి ఆ చెరువుకు పూర్వ వైభవం తెచ్చి చెరువు చుట్టూ పార్కు ఇంకా వాకింగ్ ట్రాక్ నిర్మాణాల ఏర్పాటు చేసిన సందర్భంగా కూకట్పల్లి గ్రామ ప్రజలతో నల్ల చెరువుకు వ్యాయామం, వాకింగ్ కోసం వచ్చిన స్థానిక ప్రజలతో మాట్లాడిన కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్. ఈ సందర్భంగా స్థానికులు ఆయనతో వారి అనుభవాలను పంచుకుంటూ రేవంత్ రెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో లేని విధంగా అద్భుతమైన పాలనా సంస్కరణలు తెచ్చి ప్రజలకు పర్యావరణానికి ఎంతో మేలు చేస్తుందని..... నల్ల చెరువును ఇంత సుందరంగా అద్భుతంగా ఊహించని విధంగా బాగు చేస్తారని అనుకోలేదు అంటూ వారు ప్రభుత్వానికి బండి రమేష్ కి ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని ఆశ్చర్యకరమైన అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మన కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ మేలు చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ , డివిజన్ అధ్యక్షులు ,బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, అంబఱ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎ్ష సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు ,సేవ్ దళ్ నాయకులు కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ 24వ వార్షికోత్సవం

### జర్నలిస్టుల ఐక్యతకు ప్రతీక

### యూనియన్లకు అతీతంగా వేడుక




**నిజం న్యూస్ ఖమ్మం, మార్చి 3:** ఖమ్మం ప్రెస్ క్లబ్ 24వ వార్షికోత్సవ వేడుకలు మంగళ వారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా నిర్వహించబడ్డాయి. జిల్లాలోని వివిధ జర్నలిస్టు యూనియన్లకు చెందిన సీనియర్, జూనియర్ విలేకరులు, జర్నలిస్టు నేతలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తొలుత ప్రెస్ క్లబ్ వ్యవస్థాపక నిర్వాహకులు, సీనియర్ జర్నలిస్ట్ మోత్కూరి వెంకటేశ్వర్లును స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంతోటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పుష్పాంజలి ఘటించి, నివాళులు అర్పించారు.ఈ వేడుకల సందర్భంగా 5 కిలోల భారీ కేక్‌ను కట్ చేసి జర్నలిస్ట్ లకు పంచిపెట్టారు. స్నేహసౌహార్ద వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం ప్రెస్ క్లబ్ కుటుంబస్ఫూర్తిని ప్రతిబింబించింది. 24 ఏళ్ల ప్రస్థానంలో ప్రెస్ క్లబ్ సాధించిన విజయాలను స్మరించుకుంటూ, సీనియర్ జర్నలిస్టుల సేవలను గుర్తు చేసుకున్నారు. సభలో ఐజేయు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నామ పురుషోత్తం, టీజేఎఫ్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, టిడబ్ల్యూజేఎఫ్ ప్రెస్ క్లబ్ (హెచ్-2843) అధ్యక్షుడు అంతోటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మల్లెల శిల్ప తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ప్రెస్ క్లబ్ జర్నలిస్టులకు దేవాలయం లాంటిదన్నారు. బాధితుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కార మార్గాలు చూపడంలో ప్రెస్ క్లబ్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు, హక్కుల సాధనకోసం యూనియన్లకతీతంగా ఇదే తరహాలో ఐకమత్యంతో పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంతోష్ చక్రవర్తి, జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్‌తో పాటు గెంటెల కుమార్, ఎలుగోటి వెంకట్, కప్పల మధు, నల్ల రాకేష్, జిల్లెల్ల మల్లేష్, షేక్ సోనియా, చిన్నంశెట్టి రాంబాబు, బుర్ర శ్రీనివాస్ కళ్యాణం, ప్రగాని గోపీచంద్, షేక్ నాగుల్ మీరా, వేల్పుల జ్యోతి, శీలం కరుణాకర్ రెడ్డి, గౌరవరపు జగదీష్ శ్రీనివాస్, మొగిలి నాగేశ్వరరావు, దునక శ్రీనివాసరావు, మద్దెల చిన్ని, టి.బిక్షం, నీరుడు రాంబాబు, పాగ యోనా, కొండలరావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం సభ్యులకు భోజన విందు ఏర్పాటు చేశారు.

